క్లుప్తంగా

అర్బన్ హెల్త్ సెంటర్‌కు ఎమ్మెల్యే ఆర్కే వితరణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌కు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మంగళవారం కుర్చీలు అందజేశారు. డాక్టర్ మానస మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే ఆర్కే ఆసుపత్రిని సందర్శించారని, ప్రతి రోజూ వందకు పైగా ఓపీలు వస్తున్నాయని తెలుసుకున్న ఆయన వచ్చిన వారు కూర్చోవడానికి కుర్చీలు లేవని గమనించి ఆయన సొంత డబ్బులతో 50 కుర్చీలు పంపినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆర్కే కుర్చీలు అందజేయడం పట్ల ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

మంగళగిరి: దళిత మహిళలు ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలని దళిత స్త్రీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఝాన్సీ అన్నారు. నగర పరిధిలోని రత్నాలచెరువు ఆత్మకూరులలో మంగళగిరి దళిత స్త్రీల హక్కులపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఝాన్సీ మాట్లాడుతూ దళిత స్త్రీలలో ఐకమత్యం లేకపోవడం వలన ప్రతి సమస్యకు పోలీస్‌స్టేషన్లు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారని, అలాంటి మనోధైర్యం కల్పించి వారి సమస్యలు పరిష్కరించేందుకు తమ సంస్థ వారికి అండగా నిలుస్తుందన్నారు. అద్దంకి రోహిణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు జి సత్య తదితరులు పాల్గొన్నారు.

మౌలికవసతులు, భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

మంగళగిరి: నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి తహసీల్దార్ జీవీ రామ్‌ప్రసాద్ అన్నారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఓటింగ్ సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడంపై సచివాలయ పోలింగ్ బూత్‌ల సెక్షన్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలికవసతులు, భద్రతపై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో పోలింగ్‌కు బూత్‌లలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లక్ష్మీకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్లు కె హేమమాలిని, బి.శివారెడ్డి, దుగ్గిరాల, తాడేపల్లి మండలాల తహసీల్దార్‌లు మల్లీశ్వరి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు

డిసెంబర్ 2,3 తేదీల్లో నగరంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ కె హేమమాలిని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారుల వద్ద డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని, ఓటర్లంతా తమ ఓటును సరిచూసుకుని తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలన్నారు. అంతేకాక 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపులను నగరంలోని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీటి సమస్య పరిష్కారానికి జెడ్పీ నిధులు మంజూరు

తాడికొండ: తాడికొండ మండలం తాతిరెడ్డిపాలెం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ తగిన చర్యలు తీసుకున్నారు. మంచినీటి బోరుపంపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరిన మేరకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. మంగళవారం మంజూరు పత్రాలను గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ మీర్జావలి, కొండా కిషోర్‌రెడ్డిలకు అందజేశారు. సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు సుదీర్ఘ కాలం నుంచి తీరని సమస్యగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీకి భాస్కర అవార్డు



మంగళగిరి: నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ మనోజ్ అరోరాకు సైన్స్ అండ్ టెక్నాలజీ అత్యున్నతమైనదిగా పేరుగాంచిన ప్రఖ్యాత భాస్కర అవార్డు లభించింది. అంతరిక్ష పరిశోధనలలో పేరున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఎస్ఆర్ఎస్) ఈ అవార్డును ప్రకటించింది. సొసైటీ వార్షిక సమావేశం సందర్భంగా మంగళవారం పూనేలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి సదస్సులో అవార్డును ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ తెలిపింది. కేంద్ర మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ శైలేష్ నాయక్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాష్‌చౌహాన్ల చేతుల మీదుగా అరోరా అవార్డు అందుకున్నారు. రిమోట్ సెన్సింగ్, ఇమేజ్ ప్రాసెసింగ్, ల్యాండ్ కవర్ మ్యాపింగ్ ,ఎర్త్ సైన్సెస్ రంగాలలో మనోజ్ అరోరా విశేషమైన సేవలను అందించినందుకు భాస్కర అవార్డును ప్రకటించినట్లు ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ తెలిపింది.

సంక్షేమ పథకాల అమలుకు మళ్లీ జగనే కావాలి

- ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు
- పలుచోట్ల వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



ఆత్మకూరు 2వ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి తదితరులు

మంగళగిరి: సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మరోసారి సీఎం కావాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. మంగళవారం మంగళగిరిలోని ఇందిరానగర్ 3వ సచివాలయం, ఆత్మకూరు 2వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ హనుమంతరావు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ, రూరల్ జేసీఎస్ కన్వీనర్లు ఎండీ ఫిరోజ్, అన్నపురెడ్డి బ్రహ్మనందరెడ్డి పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తమను ఆదుకున్నారని, ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం అంతకంటే ఎక్కువ సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో పనుల్లేక కూలి రాక నోట్లోకి ముద్దపోవడమే కష్టంగా ఉన్న కాలంలో అనేక పథకాలతో డబ్బులు బ్యాంకులకు జమచేయడం వలనే పేదలు బతకగలిగారన్నారు. అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ వస్తే మాత్రమే అవే సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దకు వస్తాయని సీఎం జగన్‌కే మా మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. నాయకులు మాట్లాడుతూ తాను అమలు చేసిన సంక్షేమ పథకాలతో మీకు మంచి జరిగిందనుకుంటేనే నాకు ఓటెయ్యండి అంటూ అడిగిన తొలి నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకు రావాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఎంవీ లక్ష్మీపతిరావు, పార్టీ నాయకులు బొమ్మ శివరామిరెడ్డి, సంకె సునీత, గుంటి విజయలక్ష్మి, తోట శ్రీను, తాడిబోయిన సురేష్, దొడ్డక కృష్ణ, పి రాంబాబు, జి.సాంబయ్య, సీహెచ్ శ్రీను, రవి పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకు జగన్ కృషి

ఫిరంగిపురం: నవ సమాజ స్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని యర్రగుంట్లపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలు, లబ్ధిదారులకు వచ్చిన పథకాలు గురించిన బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కపేదవానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేశారన్నారు. ప్రతి గ్రామంలో వలంటీర్లను నియమించి వారిచే ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించేలా కృషి చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషిచేసిందని నాణ్యమైన విత్తనాలు, తక్కువ ధరకు ఎరువులు, పురుగుమందులు అందించారని చెప్పారు. కార్యక్రమానికి ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, పాలపాటి రఘు, దినేష్‌రెడ్డి, పి.చిన్న, బి.జయరామిరెడ్డి, చల్లా వెంకటరెడ్డి, జి.ప్రతాపరెడ్డి, కె. నరేంద్రరెడ్డి, రాంబాబు, శివారెడ్డి, పిచ్చిరెడ్డి, వి.లక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో విలియమ్స్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



అభివృద్ధి పథకాల వివరాలు తెలిపే బోర్డు ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి



చిలువూరు-2లో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రూపవాణి, జెడ్పీటీసీ అరుణ



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయర్త కత్తెర సురేష్‌కుమార్

అభివృద్ధి సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడిగే హక్కు మాకు మాత్రమే ఉందని వైఎస్సార్ సీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి రూరల్ మండలం ఇప్పటం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వివేకానందరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న కొంతమంది ఇప్పటంలో అభివృద్ధి జరగలేదు, పేదల ఇళ్లను కూల్చివేశారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నాం ఇప్పటంలో ఒక్క ఇల్లు కూల్చివేసి ఎవరినైనా నిరాశ్రయులైతే వ్యక్తిగతంగా రూ.10 లక్షలు అందజేస్తానని అన్నారు. ఇప్పటంలో నవరత్నాల ద్వారా పేదలకు రూ.22 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరి ప్రసాద్, సిబ్బంది, వైఎస్సార్ సీపీ జిల్లా సభ్యులు అమరా నాగయ్య, జిల్లా బీసీ సెల్ నాయకులు కత్తిక రాఘవరావు, ఇప్పటం పార్టీ అధ్యక్షులు లచ్చి వెంకటేశ్వరరావు, మిరియాల రాంబాబు, లచ్చి తులసీదాసు, గాజుల లక్ష్మీనారాయణ, వీరంకి హరిబాబుగౌడ్, బూత్ కన్వీనర్లు వీరంకి ప్రవీణ్, పఠాన్ రఫీమున్నీసా, రాజా రామిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి (నాని) తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో....

దుగ్గిరాల మండలం చిలువూరు-2లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, నోడల్ అధికారి శ్రీనివాసరావులతో కలసి సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. అనంతరం చిలువూరులో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్, ఎంపీపీ, జెడ్పీటీసీలతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు (డీవీఆర్), కుర్ర సీతారామయ్య, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

మేడికొండూరు: సంక్షేమం, అభివృద్ధి అంటే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని మందపాడు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. మందపాడుకు సంక్షేమం కోసం రూ.16 కోట్లు విడుదల చేసిన ఘనత ఆయనకే దక్కుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కాకుండా, అగ్రవర్ణాల్లోని పేదలకు మేలు చేశారని, అందుకే వై.ఎస్.జగన్‌ను తిరిగి మనం ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

రజక వృత్తిదారుల గర్జన సభను జయప్రదం చేయండి

ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్వరరావు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

తాడేపల్లిరూరల్: రజకుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3, 4 తేదీల్లో నిర్వహించనున్న రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తూరు తాడేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల వయసు నిండి ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రజక వృత్తిదారుల వృత్తి నిర్వహణకు చెరువులు, కుంటలు, కమ్యూనిటీ హాల్ స్థలాలపై హక్కులను రజక వృత్తిదారులకు కల్పించాలని, రాష్ట్రంలో దోబీ పోస్టులను రజక వృత్తిదారులతో వెంటనే భర్తీచేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3,4 తేదీల్లో తాడేపల్లిగూడెం అపరాల మార్కెట్‌లో జరిగే రజకుల గర్జన సభ, చైతన్య తరగతులకు రజక వృత్తిదారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు మోర్తోట సుబ్బారావు, కొత్తపల్లి వీరాంజనేయులు, తాళ్లూరి శివయ్య, సుబ్బలక్ష్మి, రాధిక, ధనలక్ష్మి, రమణ, నాగమణి, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన పూలే

- ఎమ్మెల్సీ మురుగుడు
- నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు

మంగళగిరి: సమ సమాజ స్థాపన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆత్మకూరు జాతీయ రహదారి వెంట ఉన్న పూలే, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్‌లు పూలేకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. జ్యోతిరావు పూలే అతని సతీమణి సావిత్రి భాయిపూలేలు భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్ము శివరామిరెడ్డి, సంకె సునీత, మల్లవరపు సుధారాణి, గుంటి విజయలక్ష్మి, రేఖా వకులాదేవి, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సురేష్, సాలి ప్రశాంత్, అంజి, కుంచాల కృష్ణకిషోర్, బేతపూడి నరసయ్య, బియ్యం శ్రీను, వల్లంశెట్టి విజయ్, సాధు ఏడుకొండలు, రజక సంఘం ఊెంకటేశ్వర్లు, కురగంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, చిరంజీవి



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రూపరాణి

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని అన్నారు. జ్యోతిరావు పూలేను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ సుభాని, మండల పార్టీ అధ్యక్షులు శృంగారపాటి రత్నం, పార్టీ నాయకులు జమ్ముల లోకేష్, నూతలపాటి కేశవరావు, ఎండీ బాజీ, గాలం ఫణీంద్ర, ఉప్పాల ఆనందబాబు, కూచిపూడి సురేష్, కర్న్యూరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావుపూలేకు నివాళులు

మేడికొండూరు: సామాజిక అసమానత రూపుమాపేందుకు పోరాటాలు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే ఆదర్శనీయులని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలు తరతరాలుగా ఆదర్శనీయంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బి.చినసాంబయ్య, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యం



తాడికొండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, నాయకులు



తుళ్ళూరు మండలం ఐనవోలులో మాట్లాడుతున్న సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరిరావు

తాడికొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం జరిగిందని వైఎస్సార్‌సీపీ తాడికొండ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. తాడికొండ సచివాలయం-1, 2లలో నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సచివాలయం-1లో సర్పంచ్ తోకల సరోజినీతో కలిసి సంక్షేమ పథకాల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం, సచివాలయం-2 పరిధిలో జెండాను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరుగా ఏపీ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజినీ, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, కంతేరు గ్రామ సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, ఈవోఆర్డీ పి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పిట్టు శ్రీనివాసరెడ్డి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ సమాన ఫలాలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే అన్ని వర్గాలకు సమాన ఫలాలు అందుతాయని వైఎస్సార్ సీపీ తుళ్లూరు మండల సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరిరావు అన్నారు. తుళ్లూరు మండలం ఐనవోలు గ్రామంలో నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన సంక్షేమ పథకాల పోస్టరును ఆవిష్కరించి జెండా ఎగరేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పాలకాయల శేషగిరిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేపల్లి జోజి, డీజే శ్రీనివాసరావు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.